# కారం గాని కారం

మైనంపాటి భాస్కర్



"హాయ్ హాండ్సమ్!" అని వినిపించిందో గొంతు.

రేగిపోయిన జుట్టుతో, కాఫీ చప్పరిస్తూ, చదువుతున్న బాబ్జీ తల ఎత్తి చూశాడు.

అనుపమ.

"ఏమిటి ట్రాజెడీ హీరో శాడ్ సాంగ్ పాడుతున్నట్లు కనబడుతున్నావ్?" అంది నవ్వుతూ.

అనుపమ అతనికి బంధువే అవు తుంది. ఇక్కడే జాబ్ చేస్తూ, వంటరి గానే ఉంటోందని తెలుసుగానీ అడ్రసు తెలియదు బాబ్జీకి.

వెంటనే, గుక్కతిప్పుకోకుండా, తన కష్టాల లిస్టు చదివేశాడు బాబ్జీ.

కొత్త పెళ్ళాంతో అర్జెంటుగా కాపురం పెట్టెయ్యాలని ఉంది అతనికి. పెళ్ళయి పోయి ఆరునెలలు అవుతున్నా, ఇద్దరూ కలిసివున్నది ఆరురోజులు కూడా లేదు. తనకి గూడూరులో ఉద్యోగం. తన భార్య సునీతకి గుంటూరులో ఉద్యోగం.

భారీ ఎత్తున ప్రయత్నం చేసి భార్యనీ, తననీ భాగ్యనగరానికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు గానీ, కాపురం పెట్టెయ్యడానికి మంచి ఇల్లు దొరకడం లేదు.

అంతా విని, "ఓస్ ఇంతేనా!" అంది అనుపమ తేలిగ్గా. "నేను తలుచుకుంటే నీకు రెండొందల రూపాయలకే మూడు గదుల పోర్షను ఇప్పించగలను. మొజాయిక్ ఫ్లోరింగూ, వరండా, డాబా, ఇరవై నాలుగు గంటలూ రన్నింగ్ వాటరూ..."

"హైదరాబాద్‌లో నేనా?" అన్నాడు బాబ్జీ అపనమ్మకంగా.

నవ్వింది అనుపమ. "అహాఁ! ... ... రంగా హైదరాబాద్‌లోనే! మన ... బాబాయి గారింట్లోనే పోర్షన్."

"మన ...ద్రం బాబాయా?" అన్నాడు బాబ్జీ అయోమయంగా.

"అయ్యో ... బాబాయి ... నీకు? మా నాన్నగారి పెదబావగారి ... విడిచిన మేనమామ షడ్డకుడి చినతమ్ముడి వియ్యంకుడికి చెల్లెలి మరిది..."

"ఆగు! ఆగు!" అన్నాడు ... ష్టి హడలిపోయి.

"నేను వాళ్ళ ఇంట్లోనే ఉంటునా ... ప్రస్తుతం. నాకు విజయవాడ ట్ర ... వరయింది. కావాలంటే ఆ పోర్షను ... మీరు వచ్చెయ్యొచ్చు. అడ్వాన ... మూడునెలల అద్దెమాత్రం ఇవ్వాలి. ... తావన్నీ షరామామూలే!"

"ఓయ్యేస్!" అన్నాడు బాబ్జీ హ ... రుగా. హుటాహుటిన అటునుంచి ... 'భద్రం బాబాయి' ఇంటికెళ్ళి పోయా ...

దారిలో చెప్పింది అనుపమ. ఆం ... బాగా ఆస్తిపరుడుట. నా అన్న వా ... వరూ లేని ఒంటరి గాడు. పెళ్ళికూ ... చేసుకోలేదుట. తన ఇంట్లో అద్దెకు ... వాళ్ళని అను క్షణం కనిపెట్టుకుని ఉ ... ఆప్యాయంగా, కంటికి రెప్పలా చూ ... సుంటాడు.

"మీరు వండుకున్న దాన్లోనే ... ముద్ద ఆయనకి పంపిస్తే సంతోషిస్తాడ ...

"అదెంత పని!" అన్నాడు బా ... కానీ అనుపమ పెదిమల మీద దాగు ... మాతలాడుతున్న చిరునవ్వుని ... స్తే "కొంపదీసి ఇందులో ఏమీ ... కాసు లేదుగదా?" అనిపించింది ఒక్క ... ణం.

కానీ, మంచితనం మూ ... చి, మనిషి ఆకారం దాల్చినట్లు ... ందు తున్న భద్రం బాబాయిగార్ని ... గానే ఆ అనుమానం పటాపంచలై పో ... ది. పరోపకారమే తన జీవిత ధ్యే ... మైన మనిషిలా కనబడుతున్నాడాయ ...

తక్షణమే ఆ పోర్షన్ను ... బాబ్జీ.

ఆరోజు సాయంత్రమే అను ... విజయవాడ వెళ్ళిపోయింది. సామా ... ప్యాక్ చెయ్యడం మొదలుకుని, ఆమె ... లు ఎక్కించేదాకా నీడలా ఆమె ... నే ఉండి, కొండంత సాయం ... డు భద్రం బాబాయి. బాబ్జీకూడా ... ను కెళ్ళాడు.

రైలు కదిలేముందు, "ఈ బా ... ని మర్చి పోకమ్మా!" అన్నాడు ... న ఆర్ద్రంగా.

"అయ్యో అదేంమాట! మిమ్మ ... కలలోకూడా మర్చిపోవడం సాధ్యమేనా అసలు!" అంది అనుపమ. ఆమె గొం తులో వ్యంగ్యం ధ్వనించినట్లు తోచింది బాబ్జీకి.


తర్వాత అతని వైపు తిరిగి, "బెస్టాఫ్ లక్ బాబ్జీ!, అంది సానుభూతిగా. తిక మకగా చూస్తూ, 'థాంక్యూ!, అన్నాడు బాబ్జీ. రైలు కదిలింది.


ఒక్కసారి నిట్టూర్చి హాయిగా రిలా క్సయి, సీట్లో జేరగిలబడి కూర్చుంది అనుపమ. పీడకలలోనుంచీ మేలుకుని బయటపడ్డ దానిలా రిలీఫ్ కనబడు తోంది ఆమె మొహంలో.

రైలు కదిలాక కళ్ళు వత్తుకుంటూ బాబ్జీవైపు తిరిగాడు భద్రం బాబాయి.

"అమ్మాయిని సాగనంపే గొడవలో పడి నిన్నసలు పట్టించుకో నేలేదు బాబూ! ఇంక నీ సంగతి చూస్తాను. పద!". అన్నాడు.

ఆ అభిమానానికి పులకించి పోయాడు బాబ్జీ. ఎక్కడో తీతువు పిట్ట అపశకు నంగా అరవడం అతనికి వినపడనేలేదు.






వెంటనే పోస్టాఫీసు కెళ్ళి కవరు కొనేసి, "డియర్ సునీతా! ఇక్కడ మాంచి బాబాయి, స్వీట్‌హోం, షవర్‌బాతు, డాబా, వెన్నెల, కొబ్బరిచెట్లు, తెల్లచీరె, వచ్చెయ్!" అని టెలిగ్రాఫిక్ భాషలో పెళ్ళానికి ప్రేమలేఖ రాసేశాడు. అతనికి తెలుగులో ఎప్పుడూ బొటా బొటి మార్కులే వచ్చేవి.

రెండ్రోజులు తిరిగే సరికల్లా, అతను రాసిన ఉత్తరం జాకెట్లో దోపుకుని, మధురోహలతో దిగింది సునీత. వచ్చీ రాగానే వళ్ళంతా కళ్ళు చేసుకుని ఇల్లంతా చూసింది.

"మొజాయిక్ ఫ్లోరింగు! వేరే పరుపు అక్కర్లేదు!" అన్నాడు బాబ్జీ గుసగుసగా.

"ఛీ! ఫోండి! గచ్చు ఇలా ఉంటే ఇల్లు చిమ్ముకోవడం సులభం."

"డాబామీద వెల్లుల్లి పాయలాంటి తెల్లటి వెన్నెల..." అని కవిత్వం అల్ల బోయాడు.

"డాబా ఉంటే బట్టలారేసుకోవచ్చు. వడియాలూ, ఊరు మిరపకాయలూ కూడా ఎంచక్కగా పెట్టుకోవచ్చు" అంది సునీత, అతన్ని ఏడిపిస్తూ.

"నిన్నూ..." అంటూ దగ్గరగా రాబోయాడు బాబ్జీ.

"ఏమ్మా! ఇల్లు నచ్చిందా?" అంటూ నోటీసు లేకుండా లోపలికి వచ్చేశాడు భద్రం బాబాయి.

ఇద్దరూ చటుక్కున దూరదూరంగా జరిగారు.

"ఇల్లంతా ఇందాకె కడిగించి పని మనిషి. బూజు దులుపుదామా? సాయం రానా?" అన్నాడాయన.

"అవన్నీ రేపు తిరిగ్గా నేను చేసు కుంటాలెండి బాబాయిగారు! కూర్చోండి, కాఫీ తాగుతారా?" అని మర్యాద చేసింది సునిత; ఆయన ఆప్యాయతకు మురిసిపోతూ.

"ఒక్కమాట తల్లీ! నేను ధనియాలు వేసిన టీనే తాగుతాను."

బాబాయిగారి మీద తనకి ఉన్న భక్తి ప్రకటించడానికి అప్పటికప్పుడు ఎదురుగా ఉన్న షాపుకి వెళ్ళిపోయి, కిలో టీ ప్యాకెట్, కిలో ధనియాలు తెచ్చేశాడు బాబ్జీ. ఎలాకలపాలో భద్రం బాబాయి దగ్గరే నేర్చుకుని, ముగ్గురికీ మూడుగ్లాసుల ధనియాల టీని తెచ్చే సింది సునీత.

కాలకూట విషంలో కాస్త పొటాషియం సైనైడ్ కలుపుకుని రాగినంత ఘోరంగా ఉందనిపించింది బాబ్జీకి.

ఆ పానీయాన్ని ఊరించుకుంటూ తాగుతూ బంధుత్వాలని తిరగేసి, చెరి గెయ్యడం మొదలెట్టాడు భద్రం బాబాయి. ఒక వైపునుంచీ చూస్తే సునీతకి, బాబాయిగారికి ఓమోస్తరు దగ్గరి బంధుత్వమే ఉందని తేలింది.

గుండెలనిండా ఊపిరి పీల్చి "చూశారా నా గొప్ప!" అన్నట్టు బాబ్జీవైపు చూసింది సునీత.

ఈ లోగా ప్లేటు ఫిరాయించి, మరో వైపునుంచీ బంధుత్వాలు ఏకరువు పెట్టాడు బాబాయి. అలెక్కన ఆయన సునీతకంటే బాబ్జీకే ఒక అంగుళం దగ్గర బంధువవుతాడు. వెంటనే, 'బాబాయి నాప్రైవేటు ఆస్తి!' అన్నట్టు కాలరెత్తేశాడు బాబ్జీ.

"ఎలా అయితేనేమర్రా! నేను మీ ఇద్దరికీ బాబాయినే! అందరికీ బాబాయినే! మీకు ఎప్పుడు ఏ అవసర మొచ్చినా నాతో చెప్పొచ్చు. నాకు వేరేపనేమీ లేదు, అందరికీ సాయం చెయ్యడం తప్ప! పరోపకారం నాహాబీ!" అన్నాడు భద్రం బాబాయి ఆనందంగా.

ఇంటి ఓనర్లంటే సాక్షాత్తూ యముని తాలూకు ఏజంట్లు అని ఈ కాలంలో జుల ఇళ్ళవేటలో తేల్చేసుకున్న బాబ్జీ, "ఆహా! ఏమీ ఈ వృద్ధుని హృదయ వైశాల్యము!" అని మనసు లోనే మెచ్చేసుకున్నాడు.

సాయంత్రం చల్లబడుతుండగా, సరదాగా షాపింగ్‌కి వెళదామను కున్నారు కొత్తదంపతులు. కొత్త సంసా రానికి కావలసినవి కొనుక్కునే థ్రిల్ జీవితంలో ఒక్కసారే వస్తుంది.

"మేం కాస్త బజార్లోకి వెళ్తొస్తాం బాబాయ్‌గారు!" అన్నాడు బాబ్జీ వినయంగా.


వెంటనే ఛెంగున కుర్చీలో నుంచి లేచాడు భద్రం బాబాయి.

"ఓరి పిచ్చివాడా! ఇంటెదురుగానే మాయాబజార్ పెట్టుకుని ఎక్కడికో వెళ్ళడం దేనికి? ఆ షాపులో గులాబిపువ్వు దగ్గర నుంచీ గునపాలదాకా అన్నీ దొరు కుతాయి. ఆషాపు మనవాడిదే! ఆబిల్డింగూ మనదే! మంచి నాణ్యమైన సరుకు ఇప్పిస్తా పద!" అని బయలుదేరాడు.

బోలెడు నిరుత్సాహం కలిగినా. దాన్ని మనసులోనే సమాధి చేసేశాడు బాబ్జీ.

ఇంటికి ఎదురుగానే ఉన్న 'మాయా బజార్' నిజంగానే పెద్ద డిపార్టుమెంటల్ స్టోర్స్. సూది గిన్నెలదాకా అన్నీ దొరుకుతాయి అక్కడ.

లోపలికి వెళ్ళివెళ్ళగానే లేత రంగు డోర్ కర్టెన్లు ముచ్చట పడి, సెలక్ట్




చేసుకుంది సునీత. "వెర్రిపిః ! లేత రంగయితే త్వరగా మాసిపోతుం మ్మా" అని అడ్డంపడి, అప్పుడే ఫ్రెష్‌గా రక్తంలో ముంచి తీసినట్లున్న ఎర్రటి ఎరుపురంగు కర్టెన్ క్లాత్ కట్ చేయిం చేసాడు బాబాయ్.

మనసు విలవిల్లాడి పోయి , పైకి చిరునవ్వు నవ్వింది సునీత.

ఈలోగా బాబ్జీ అర్ధనగ్నం ఉన్న అమ్మాయి బొమ్మ నైట్ లాంః ప్యాక్ చేయించబోతుంటే దూసుకు చ్చేసి, "ఛీ! ఛండాల్ళం!" అని నవ్వి, "ఓమ్" అని అక్షరాలతో ఉన నైట్ లాంపు ఏరితీశాడు బాబాయ్.

జీరో వాల్టు బల్బులా కాః తగ్గి పోయింది బాబ్జీమొహం.

అక్కడనుంచీ ఫర్నీచర్ క్షనుకి వెళ్ళారు. ఫోంబెడ్, డబుల్‌కా కొనా లని ఇదివరకే ఉత్తరాల్లో తీర నించు కున్నారు సునీతా బాబ్జీ.

వాళ్ళ ఆలోచనలు చది సినట్లు విచారంగా తల ఊపాడు బాయ్. "ఈనాజుకు పక్కలూ పులూ పట్టుమని నాలుగేళ్ళు రావ్రా ఇనప మంచాలయితే దుక్కల్లా పదివుం ాయి" అని, జనరల్ హాస్పిటల్లో ఉండే మంచాల్లాంటివి రెండూ, ఘూది పులు రెండూ సెలక్టు చేసేశాడు.

అన్నిటికీ కలిసి బిల్లు వేశాః షాపు ఓనరు. బాబ్జీ పర్సుతీసి డబ్బు చ్చెయ్య బోతుంటే, ఆదుర్దాగా అడ్డం చ్చాడు భద్రం బాబాయ్.

"మనకు తెలిసిన వాడేగా అప్పుగా ఇస్తాడులే! తర్వాత ర్చవచ్చు" అన్నాడు.

బిత్తర పోయాడు బాబ్జీ. "నాకు అప్పులు పెట్టడం ఇష్టం లేదండీ!" అన్నాడు జంకుతూ.

"భలేవాడివే! నాతో వచ్చినం దుకు కనీ సం అప్పుగా అన్నా ఇపి ంచకపోతే నా పరపతి తిరపతికి వెళ్ళిపో ? ఇంక నేను నీకు చేసిన సాయమేమి 'అన్నాడు బాబాయ్.

"అలా వద్దులెండి!డబ్బు చ్చేదాం" అంది సునీత నెమ్మదిగా.

"చాల్చాలేపమ్మా! ఆ పిచ్చిపిల్ల అను పమ కూడా మొదట్లో ఇంతే ఉత్తవెర్రి మాలోకం! అన్నీ తనకే తెలిసినట్లు చేసేస్తుండేది. నేను కలగజేసుకుని క్షణ క్షణం కనిపెట్టి ఉండబట్టిగాని ... లేక పోతేనా!" అని నోరు మూయించేశాడు బాబాయ్.

సంతాప సభలో త ల్లా గా మౌనంగా ఉండిపోయారు సునీతా, బాబ్జీ.

రైలుకదిలే ముందు అను ము తనని సానుభూతిగా చూడడం ్తొచ్చింది బాబ్జీకి.

వాళ్ళు అప్పుల్లో పడటం లా మొద లయింది.

* * *

రాత్రి భోజనాలు కాగానే. బాబాయి గారికి వక్కపొడి అందించింది సునీత.

దొరెడు వక్కపొడి నము ్తూ "శ్రీరామా! జగద్రక్షకా" అంటూ ఖు యాసంతో కుర్చీలో కూలబడ్డాడుభ ద బాబాయ్.

ఆయనింక తన గదికి వెళ్ళిపోయి పడుకుంటాడని ఆశించిన బాబ్జీకి మా రమి రెండు టన్నుల ఆశాభంగం క గింది.

తీరిగ్గా కూర్చుని,తను ఎప్పుడెప్పుడు, ఎవరెవరికి, ఎలా సహాయపడ్డాడో వివ రించడం మొదలెట్టాడు బాబాయి. అను పమకంటే ముందు ఈ పోర్షనులో ఉండి వెళ్ళిన జంటల్లో భార్యకి చడుపుకు జ్వరం వస్తే, సంధ ప్రేలాపనలోకూడా తనపేరే తలుచుకుందని ఆనంద భాష్పా లతో చెప్పాడు.

లీకాక్ రచనల్లోని ఒక పాత్ర గుర్తొచ్చి, భయమేసింది బాబ్జీకి.

భద్రం బాబాయ్ మాట్లాడంమానేసి, గుడ్లగూబలా సైలెంటుగా చూస్తూకూర్చు న్నాడు కాసేపు.

దుర్భరమైన నిశ్శబ్దం.

ఒక కాలు మంటలో, ఒక కాలు మం చులో పెట్టిన వాడిలాగా అసహనంగా కదులుతున్నాడు బాబ్జీ.

"ఏంతో చల్లేదు కదూ?" అన్నాడు బాబాయ్, "నాకే ఇట్టా ఉంటే అసలే కొత్త దంపతులు, కొత్త ప్రదేశానికి వచ్చారు, మీకెంత బోర్‌గా ఉంటుందో పాపం!" అన్నాడు.

వెర్రినవ్వు నవ్వాడు బాబ్జీ.


"పోనీ కాసేపు పేకాట ఆడదామా?" అన్నాడు బాబాయ్.

ఒంటిమీద పెట్రోలు పోసి అంటిం నట్లు భగ్గున మండింది బాబ్జీకి, సునీతక్కి కూడా.

"నాకు రాదండీ!" అన్నాడు బాబ్జీ.

"పోనీ పరమపద సోపానపటంగా పులి జూదంగానీ వచ్చా?"

"నాకు నిద్దరొస్తోంద్ది!" అంటూ ఆవు లింత తెప్పించుకున్నాడు బాబ్జీ. ఆ గొంతులో దుఃఖపుజీర.




కానీ అప్పటికే ఆయన వెళ్ళిపోయి. గవ్వలూ,పాముల పటంతో తిరిగొచ్చాడు.

సునీత కళ్ళు అప్పటికే మూతబడి పోయాయి. తను బొత్తిగా నిద్ర ఆపు కోలేదు.

సునీత నిద్రపోతుందేమో అని ప్రాణ భయం పట్టుకుంది బాబ్జీకి.

పాముల పటం నేలమీద పరిచి ఆట మొదలెట్టాడు బాబాయ్.

మధ్య మధ్యలో సునీతని గిల్లుస్తూ "నిద్రపోవద్దు. ప్లీజ్!" అని కళ్ళతోనే కోడ్‌లో బతిమాలు తున్నాడు బా .

"పన్నెండు!" అంది గోడగడియా రం. బాబాయికి కూడా నిద్ర కళ్ళు పడ్డాయి. "ఇంక పడుకుందామా?" అన్నాడు.

"సునీతా? లే! మన పక్కలు డాబా మీద వేసెయ్!" అన్నాడు బాబ్జీ ఆర్తి రేకంతో.

"అబ్బే! డాబామీదా? నాకు చలిగాలి బొత్తిగా పడదోయ్! కిందే వేసుకుందాం పక్కలు" అన్నాడు భద్రం బాబాయి, వివేకానంద స్వామిలా చేతులు కట్టుకుని వణుకుతూ.

కొయ్య బారిపోయాడు బాబ్జీ.

డిటో అయిపోయింది సునీత.

ఏమిటీ? ఏమంటున్నాడు ఈ పెద్ద మనిషి? తమతో బాటే పడుకుంటాడా? ఏమన్నా మతి ఉందా అసలు?

వాళ్ళు తేరుకునే లోపలే భద్రం బాబాయి వెళ్ళి, తన పరుపూ దుప్పటీ తెచ్చేసుకున్నాడు. మంచి నీళ్ళ జగ్గు కూడా తెచ్చి పెట్టాడు వాళ్ళకోసం.

"మీకు తోడుగా ఇక్కడే ఉంటా నమ్మా! ఏమన్నా అవసరమయితే మొహమాటం లేకుండా నన్ను లేపండి! నాది కోడి నిద్ర. ఒక్కసారి పిలిస్తే లేచేస్తాను" అన్నాడు ఆప్యాయంగా.

హతాశుడై పోయాడు బాబ్జీ.

ఇక రోజూ ఇంతేనా? తమతోబాటే ఉంటూ, తింటూ, పడుకుంటూ ఉంటాడా ఈ పెద్ద మనిషి!

అలా అయితే తెల్లారగానే ఈ ఇల్లు ఖాళీచేసి వెళ్ళి పోవాలి.

"మరి మూడు నెలల అడ్వాన్సో?" అని శోకించింది మనసు. అడ్వాన్సు పోతే పీడా పోయిందనుకున్నా వెంటనే ఇంకో ఇల్లు దొరకొద్దూ?

తెల్లార్లూ నిద్రపట్టక దొర్లు పుచ్చు కాయలా దొర్లాడు బాబ్జీ.

లేచేసరికి కళ్ళు ఎర్రబడి, ఇసుక పడినట్లు గరగరలాడుతున్నాయి.

"బాబాయిగారి కోసం పెట్టిన ధని యాల టీ ఉంది తాగుతారా? మళ్ళీ వేడిగా కాఫీపెట్టే ఓపిక లేకపోయింది" అంది సునీత నిరుత్సాహంగా. "మీకెందుకు శ్రమ? అంటూ బాబాయిగారే మార్కెట్టు కెళ్ళి కూరలుకూడా తెచ్చేశారు పొద్దున్నే కర్రపెండలం, కందగడ్డా, గెణుసుగడ్డ లూనూ, ఏం వండమంటారు?'

దిగాలు పడిపోయాడు బాబ్జీ. "పొద్దు న్నే ధనియాల టీ! తినడానికి కంద మూలాలూ! రాత్రి ళ్ళు బలవంతపు బ్రహ్మచర్యం! ఛీఛీ! ఉత్త సన్యాసి బతుకై పోయింది!" అనుకున్నాడు కసిగా.

హఠాత్తుగా మొగుడిమీద ప్రేమ ఉబికిపోయింది సునీతకి. అతని జుట్టు నిమురుతూ, "పోనీ ఇవాళ ఎక్కడి కన్నా దూరంగా పిక్నిక్ వెళ్ళిపోదాం లెండి!" అంది ఓదారుస్తూ.

"అవునమ్మా! పిక్నిక్ ప్రోగ్రాం సంగతే నేనూ చెబుదామనుకుంటున్నా. అంటూ లోపలికి జొరబడ్డాడు భద్రం బాబాయి. "ఇవాళ జూకి వెళదాం. రాత్రి భక్త మార్కండేయ సినిమా ఆదివారం గండిపేట. సోమవారం బిర్లా మందిర్, మంగళవారం గోల్కొండా, కుతుబ్‌షాహీ సమాధులూ. ఎలాఉంది ప్రోగ్రాం?" అన్నాడు ఉత్సాహంగా.

"నిన్ను కుతుబ్‌షాహీ సమాధుల దగ్గర పాతిపెట్టేస్తాను. నిజం!" అను కున్నాడు బాబ్జీ, పళ్ళు పట పట కొరు కుతూ.

కానీ అతనీ పప్పులేం భద్రం బాబాయి దగ్గర ఉడకలేదు. కుతుబ్ షాహీ టూంబ్సుతో సహా అన్నీ చూపిం చేశాడు ఆయన. ఆపైవారం మరో టైం టేబుల్ తయారు చేశాడు. ఆ తర్వాత వాళ్ళిద్దరినీ తీసుకుని యాదగిరిగుట్ట నాగార్జునసాగర్ వెళ్ళొచ్చాడు. వాళ్ళి ద్దరికీ తనే పెద్దదిక్కులా వ్యవహరించడం ఆయనకి చాలా సంబరంగా ఉంది.

నెల తిరిగే సరికి మాయాబజార్ స్టోర్సులో అప్పుకూడా ట్రిక్ ఫొటో గ్రఫీలా పెరిగిపోయింది,

నాగార్జునసాగర్ నుంచీ తిరిగివచ్చిన తర్వాత ఉసూరుమని కూర్చున్నారు భార్యాభర్తలు.


"అసలు నాకు తెలియక అడుగు తాను. మన బతుకులు తనే బతికేస్తున్నా డేమిటండీ మీబాబాయ్?" అంది సునీత ఉక్రోషంగా.

"ఛీ ఛీ! మా బాబాయేమిటి? మీ బాబాయే! నీకే దగ్గర బంధుత్వం అని ఆరోజు చెప్పలేదూ?"

"నామొహమేం కాదూ! మీకే దగ్గర బంధువని తర్వాత తెలిందిగా?"

"నోర్మూయ్!" అన్నాడు బాబ్జీ తిక్కగా.

నోరుమూయ్యకపోగా, వెక్కి వెక్కి-




ఏడవడం మొదలెట్టింది సునీత.

అదిచూసి బేజారై, బతిమాల
మొదలెట్టాడు బాబ్జీ.

"సునీతా! నన్ను అపార్థం చే
కోకు! పాలల్లో విషపు చుక్కలా
బాబాయి మన మధ్య మనస్పర్థలు
లిస్తున్నాడు. ఏ శక్తీమనని విడదిం
లేదు సునీతా! ఏ శక్తీమనని విడతిం
లేదు!" అన్నాడు ఆవేశంగా సిని
టిక్‌గా.

"ఈ వెధపకొంపలో నుంచీ తక్ష
వెళ్ళిపోదాం" అంద సునీత.

"ఎక్కడికి?"

"ఎక్కడికయినా సరే, ఏ చెట్టు
పయినా సరే! ఇక్కడమాత్రం ఉంద
గాక ఉండను." అంది సునీత ఖ
తంగా—అంటూనే సామాన్లు సర్దెయ్య
మొదలెట్టింది.

"ఏమిటమ్మా గొడవా?" అం
వచ్చేశాడు బాబాయ్.

శివమెత్తినట్లు పిడికిళ్ళు బిగించి ఆ
న్ని చూసి, ఒక్కక్షణంలోనే
నిర్ణయానికొచ్చేసి, రోడ్డెక్కాము బా

"ఏమిటలా ఉన్నావ్? మళ్ళివి .షా
గీతం రిపీట్ అవుతోందా?" అం
ఒకగొంతు.

తిరిగిచూసాడు.

అనుపమ. కళ్ళలో నవ్వూ, గొం
లో వెక్కిరింపూ, చేతిలో శుభలేఖలు

"భద్రం బాబాయ్ ఇరవయినాలుగ
టలూ కంటికి రెప్పలా చూసుకుం
న్నాడు కదూ?" అంది నవ్వుతూ,

శపించేలా చూసాడు బాబ్జీ.

"నీకు అంతా తెలిసే కావాలని
అపిచ్చాసుపత్రిలాంటి ఇంట్లో
న్నమాట! జీవహింస మహా
సుమీ!"

"అవును పాపమే! కానీ ఒక్క
తప్పదు. నీకో చిన్న పిట్టకథ చెప్
అంది కొంచెం పదునుగా.

తెల్ల కాయితం లాంటి మొ
చూశాడు బాబ్జీ.

"అనగనగా ఒక బాబ్జీ.
పెళ్ళి సంబంధాలు రావడం మొద
యి. సీత అని ఒక చక్కని చ
చూశాడు. బావుంది కదా చేసుకు
అనుకుంటూ ఉండే ఇంకో సం
వచ్చింది. ఈ అమ్మాయి పేర
పమ. ఈ అమ్మాయి కూడా
టుంది, పైగా ఉద్యోగం చేసి
తెస్తుంది కూడా! అందుచేత ఈ
ధం బెటరేమో అని బేరీజు వేసి
కొని, "నాకు ఇష్టమే!" అని చెప్ప
మధ్యవర్తికి. ఈలోగా మరో సం
వచ్చింది. ఆ అమ్మాయి పేరు
సునీత కూడా చాలా బావుం
ఉద్యోగం చేస్తోంది. దానికి తోడు
కూడా ధారాళంగా తెస్తుందికూడా!
ట్టి అనుపమకంటే కూడా ఈ సం
లాభసాటి బేరమని తెల్చుకుని
అనేసి సునీతకి అక్కడ పోన
కరెక్టేనా?"

భుజాలు తడుముకుంటున్నాడు
మళ్ళీ మొదలెట్టింది అనుపమ.

అక్కడాక చిన్న చిక్కువచ్చింది. 'అను
పమని చేసుకోవడానికి నాకు అభ్యంతరం
లేదు.' అని అప్పటికే మధ్యవర్తికి
చెప్పేశాడు గనుక, తప్పించుకోవడానికి
ఏదయినా అభ్యంతరం వెదకాల్సి వచ్చిం
ది. అంచేత, 'ఆ అమ్మాయి ఒంటరిగా
హైదరాబాద్‌లో ఉద్యోగం వెలగబెడు
తోంది. ఎలాంటి కారక్టరో ఏమో!"
అని అందరి దగ్గరా చాటింపు వేశాడట.
కరక్టేనా?"

నిప్పుసెగమీద పెట్టిన కాయితం వం
కర్లు పోయి, మాడి పోతున్నట్లు ఉంది
బాబ్జీ పరిస్థితి.

"వెల్ మిస్టర్ బాబ్జీ! నీకు ఇష్టం
లేకపోతే, ఇష్టం లేదని ఒక్కమాట
చెబితేచాలు! కానీ ఆడపిల్ల బతుకేమయి
పోతుందో అన్న సంకోచం లేకుండా
అబాండాలూ, చెవాలూ వాగేశావ్.

కానీ లక్కీగా, మొగవాళ్ళందరూ
బాబ్జీలాగానే ఉండరు. మా ఉడ్‌బీ,
కాబోయే శ్రీవారు, కట్నం తీసుకోవటం
లేదు. ఉద్యోగం చెయ్యాలో, మానాలో
కూడా నన్నే నిర్ణయించుకోమన్నారు.
ఆయనకి నేను, నేను మాత్రమే, కావా
లిట. తక్కినవి ఏమీ పట్టించుకోరట.
ఆయన ఐ.పి. యస్—కాబోయే పోలీస్
ఆఫీసరు.

హైదరాబాద్‌లో, నేను ఒంటరిగా
ఉద్యోగం చేసుకుంటూ ఉండడం నీకు
అలుసుగా కనిపించింది. కానీ చిత్రంగా
అదే ప్లస్ పాయింటుగా కనబడింది
ఆయనకి. నేను చాలా ధైర్యవంతురాలి
నని మెచ్చుకున్నారు."

ఒక్క గుటక మింగాడు బాబ్జీ.

"మిస్టర్ బాబీ! కారం అంటే ఏమిటి
అని ఒక పొడుపు కథ ఉంది చూడు,
కారంగాని కారాలు చాలా వున్నాయి.
నువ్వు నాకు చేసింది అపకారం. నేను
నీకు ఇల్లు చూపించడం ఉత్పత్తి ఉప
కారం. నిజానికి దాని వెనక ఉన్నది నా
ప్రతీకారం!

ఇదంతా చిన్న ప్రాక్టికల్ జోక్!
మర్చిపో! బీఏ గుడ్‌బాయ్! సునీతకు
బెస్ట్‌విషెస్ చెప్పు! అని నవ్వి వెడ్డింగ్
కార్డ్ అందించి, వెళ్ళిపోయింది అను
పమ.